ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మేడ్చల్
బుధవారం 16 ఆగస్టు 2017 | 20



- పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు
- గొల్ల, కురుమలకు చేయూత
- ఒంటరి మహిళలకు 'ఆసరా'
- అమ్మఒడి కేసీఆర్ కిట్‌ల పంపిణీ
- రూ.200 కోట్లతో మిషన్ భగీరథ
- రూ.43 కోట్లతో 165 చెరువుల పునరుద్ధరణ
- రూ.1300 కోట్లతో 25,190 డబుల్ బెడ్‌రూం ఇళ్లు
- బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుదాం
- అమరులు చిరస్మరణీయులు
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో హోం శాఖామాత్యులు నాయిని నర్సింహారెడ్డి





అభివృద్ధి పథంలో నడుద్దాం



స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన అమరులను స్మరించుకుందాం. కలిసి కట్టుగా కృషి చేసి అభివృద్ధి పథంలో నడుద్దాం. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఐదు రహదారులు, రెండు రైల్వే లైన్లు, పొడవైన ఓఆర్ఆర్‌తో 'మాపుల్ లీఫ్' ఆకారంతో, చక్కని సౌకర్యాలతో జిల్లా పరిపాలనకు సౌలభ్యంగా ఉంది. జిల్లాలోని 9,600 పరిశ్రమల్లో రూ.19.28 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులు తయారవుతున్నాయి. 5 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. జిల్లా అభివృద్ధికి నిరంతరం పాటుపడదాం. బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతాం..

- హోం శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి

7లో





'స్వచ్ఛ' మేడ్చల్

జిల్లాలో 100 శాతం మరుగుదొడ్లను నిర్మించడంతో ప్రభుత్వం జిల్లాను 'స్వచ్ఛ మేడ్చల్' గా మంగళవారం ప్రకటించింది. స్వాతంత్ర్య దిన వేడుకల్లో హోం శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి ఈ ప్రకటన చేశారు. ఇకపై బహిరంగంగా మల విసర్జన చేస్తే రూ.500 జరిమానా చెల్లించాల్సిందే.

- బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా ప్రకటించిన హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి
- జిల్లాలో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం
- సంపూర్ణ పారిశుధ్యం దిశగా అడుగులు
- ఫలించిన జిల్లా యంత్రాంగం కృషి
- స్వచ్ఛ్ భారత్ మిషన్ కింద ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి

20





సమరయోధుడు విశ్వనాథంకు సన్మానం

పంద్రాగస్టు వేడుకల సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న సమరయోధుడు మల్కాజ్‌గిరికి చెందిన మల్లాది కాశీవిశ్వనాథ్‌కు మంత్రి నాయిని నర్సింహారెడ్డి, కలెక్టర్ ఎంవీ రెడ్డిలు పుష్పగుచ్ఛంతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు.

7

అవినీతి అంతమైతేనే నిజమైన అభివృద్ధి

మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

7





ఉత్తమ పురస్కారాలు

71వ స్వాతంత్ర్య దినోత్సవం కలెక్టరేట్‌లో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన పలు శాఖల్లోని అధికారులు, ఉద్యోగులకు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, కలెక్టర్ ఎంవీరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రశంసా పత్రాలు అందజేశారు.





స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

బెల్టుషాపుపై పోలీసుల దాడి

మేడ్చల్ రూరల్ : బెల్టుషాపు పోలీసులు దాడి నిర్వహించారు. ఎస్ఐ గణేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గౌడవెల్లి గ్రామానికి అనుబంధ గ్రామమైన బాసిరేగడిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టుషాపుపై మంగళవారం రాత్రి దాడి చేసిన పోలీసులు హరికృష్ణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని 22 లిక్కర్ క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గణేష్ తెలిపారు.




మేడ్చల్ మండలం డబిల్‌పూర్ గ్రామంలో 10వ తరగతిలో 80 శాతానికిపైగా మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు బహుమతిని అందజేశారు. ఒక్కో విద్యార్థికి రూ. 8 వేల చొప్పున ఆరుగురు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజమల్లారెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణ, భాగ్యారెడ్డి, శ్రీరాంరెడ్డి, టి.అశోక్, అశోక్, వెంకటేష్, రమేష్, పద్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

-మేడ్చల్ రూరల్

శ్రీకాంతాచారి స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి

● ఉప్పల్ నియోజవర్గ టీఆర్ఎస్ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి

ఉప్పల్ : తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసుకున్న శ్రీకాంతాచారి ఇచ్చిన స్ఫూర్తితో యువత తెలంగాణ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని ఉప్పల్ నియోజవర్గ టీఆర్ఎస్ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉప్పల్ చిలుకానగర్‌లో శ్రీకాంత్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిలుకానగర్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో చిలుకానగర్ వివేకానంద చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ కోసం ఆత్మ బలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాంతాచారి ప్రాణత్యాగాన్ని యావత్ తెలంగాణ ఎన్నటికి మరిచిపోదన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ కార్పోరేటర్ గోపు సరస్వతి, చిలుకానగర్ యూత్‌క్లబ్ అధ్యక్షుడు పిట్టల నరేష్, నాయకులు గోపు సదానంద్, అరటికాయల భాస్కర్, జెల్లి మోహన్, పల్లె నర్సింగరావు, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, మోట్టె రమేష్, ఆకిటి అంజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గజ్జెల సత్యరాజ్‌గౌడ్, అశోక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 1985-86 బ్యాచ్ 10వ తరగతి పూర్వవిద్యార్థులు మంగళవారం సెలబ్రిటీ క్లబ్‌లో సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో స్థిరపడిన వారందరూ తిరిగి కొన్ని సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అమరం మోహన్‌రెడ్డి, అడ్వకేట్ కృష్ణ, రాఘవేందర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, బాల్‌రెడ్డి, జంగారెడ్డి పాల్గొన్నారు.

-మేడ్చల్ రూరల్

వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

దేశాభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వామ్యులు కావాలి: ఎమ్మెల్యే వివేక్

కుత్బుల్లాపూర్: ఎందరో మహానుభావుల త్యాగాలతో మనదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, ఆ అమరుల త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పిలుపు నిచ్చారు. దేశం ఎన్నో ఒడిదుడుకులను ధైర్యంగా ఎదుర్కొని, అగ్రదేశాలుగా చెలామణి అవుతున్న దేశాల స్థాయికి చేరుకోవడం గర్వించాల్సిన విషయమన్నారు. నేడు ప్రపంచ దేశాలు మనవైపు చూస్తున్నాయంటే ఎందరో త్యాగధనుల కృషి ఉందన్నారు. భావితరాలకు వారి స్ఫూర్తిని తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వెన్నల జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం, కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్‌నగర్, ఐడిపిఎల్ కాలనీ లారీ ఓనర్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జెండావిష్కరణలు చేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ వివిధ బస్తీలు, కాలనీలలో జెండావిష్కరణ చేశారు. పేట్‌బషీరాబాద్ డిసిపీ కార్యాలయంలో డిసిపి సాయిశేఖర్, ఏసీపీలు శ్రీనివాస్‌రావు, గోవర్ధన్ జెండావిష్కరణలు చేశారు.

జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో సిఐ శంకర్‌రెడ్డి, జీడిమెట్ల బస్‌డిపోలో మేనేజర్ మాధవి, టీఎస్ఐఐసి కార్యాలయంలో జోనల్ మేనేజర్ మాధవి, ఆర్టీఏ కార్యాలయంలో మేడ్చెల్ డీటీవో ఉప్పల శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సన్నా కవిత, కుత్బుల్లాపూర్, బాచుపల్లి, దుండిగల్ మండల కార్యాలయాల్లో ఎమ్మార్వోలు జెండావిష్కరణలు చేశారు. ఈ జెండావిష్కరణల కార్యామాల్లో కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధాంష్, గాజులరామారం డిసి విజయ్‌కుమార్ పాల్గొన్నారు. అదే విధంగా అనేక ప్రాంతాల్లో కార్పొరేటర్‌లు, జీహెచ్ఎంసి వార్డు కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిననాయకులు, మండల విద్యాధికారి ఆంజనేయులు జెండావిష్కరణలు చేసి విద్యార్థులకు దేశభక్తిపట్ల ఉండాల్సిన నిబద్ధతను చాటిచెప్పారు.

కూకట్‌పల్లిలో: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, కాలనీ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం చేశారు. ఆయా వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాసంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నాచారంలో: నాచారం, మల్లాపూర్ డివిజన్లలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. నాచారం వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ శాంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా గాంధీనగర్‌లో వార్డు కమిటీ సభ్యుడు రాగిరి మోహన్‌రెడ్డి పాల్గొని జెండావిష్కరణ చేశారు. రాఘవేంద్రనగర్‌లో టీఆర్ఎస్ నాయకులు చిల్లా అశోక్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సీఐ విఠల్‌రెడ్డి జెండావిష్కరణ చేశారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పోతగాని గోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో రాఘవేంద్రనగర్, ఇఎస్ఐ ఆసుపత్రి సమీపంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సుభాష్‌రెడ్డి జెండావిష్కరణ చేయగా హెచ్ఎంటీనగర్ ప్రధాన రహదారిలో, అన్నపూర్ణకాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మల్లాపూర్ డివిజన్‌లో పలుచోట్ల కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పాల్గొని జెండావిష్కరణ చేశారు. మల్లాపూర్‌లో ఓల్డ్ వీలేజ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉప్పల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డి, కట్టర్ల భాస్కర్ పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, నాయకులు నాగిరెడ్డి, సతీష్‌రెడ్డి



నాచారం వేడుకల్లో పాల్గొన్న శాంతి



బోడుప్పల్‌లో జరిగిన జెండావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

బోడుప్పల్, ఫీర్జాదిగూడలో...

బోడుప్పల్, ఫీర్జాదిగూడ మున్సిపాలిటీల పరిధుల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఫీర్జాదిగూడలోని శంకర్‌నగర్ కమ్యూనిటీ హాల్, పార్వతినగర్‌లో పీర్జాదిగూడ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు బండి శ్రీరాములుగౌడ్,నర్సింహారావు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఉప్పల్‌డిపో వద్ద బీజేపీ అధ్యక్షు డు రఘువర్ధన్‌రెడ్డి జాతీయపతాకాన్నిఆవిష్కరించారు.

'హరితహారం'లో ఉత్తమ గ్రామ పంచాయతీగా గుండ్లపోచంపల్లి



హోంమంత్రి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న గుండ్లపోచంపల్లి సర్పంచ్ ఈశ్వర్

మేడ్చల్ రూరల్ : హరితహారంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా జిల్లాలో గుండ్లపోచంపల్లి గ్రామపంచాయతీకి అవార్డు దక్కింది. ఈ మేరకు మంగళవారం కీసరలోని కలెక్టరేటు కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో గ్రామ సర్పంచ్ భేరీ ఈశ్వర్‌కు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. మండలంలోనే మేజర్ గ్రామ పంచాయితీ అయిన గుండ్లపోచంపల్లి గ్రామానికి అవార్డు దక్కడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా సర్పంచ్ ఈశ్వర్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కలెక్టర్ ఎం.వి.రెడ్డి, డీపీవో సురేష్‌మోహన్, మాజీ సర్పంచ్ సాయిపేట యాదగిరి, కార్యదర్శి చంద్రప్రకాశ్, గడిల కృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, భేరీ శంకర్, గాగిల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 60 అడుగుల జాతీయ జెండా

రామంతాపూర్: రామంతాపూర్‌లో విద్యార్థులు ప్రదర్శించిన 60 అడుగుల జాతీయ జెండా అందరిని విశేషంగా ఆకట్టుకుంది. పాత రామంతాపూర్ చౌరస్తా నుంచి పబ్లిక్ స్కూల్ వరకు యువ స్ఫూర్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాదిమంది విద్యార్థులు పాల్గొని వందేమాతరం, భారత్ మాతాజీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశ సమగ్రత సుస్థిరతల కోసం యువత కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం, మహిళామోర్చా నాయకులు బుర్ర రాజేశ్వర్, వల్లపు జగన్ యాదవ్, బి.ముత్యాలు, బైగళ్ల భారత్, బండి పద్మ, అంబటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగాగౌడ్, స్వర్ణషిండే, ముత్తినేని ప్రేమలత, మమత, పారిజాత, సంఘం సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పంద్రాగస్టును పురస్కరించుకుని బీజేపీ స్వచ్ఛ భారత్ అభియాన్ కన్వీనర్ నాగరాజు ఆధ్వర్యంలో ఆర్‌కే నగర్‌లోని లక్ష్మీ భవన్‌లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మాక్స్ విజన్, వీవీఎస్ఆర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో పలువురు కంటి పరీక్షలు చేయించుకున్నారు. (మల్కాజిగిరి)



మురిసిన మువ్వన్నెల జెండా

71వ స్వాతంత్ర్య వేడుకలు మల్కాజిగిరి పరిధిలో బుధవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి.



జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి, డీసీ వేణుగోపాల్



అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న స్టేషన్ హౌజ్ ఆఫీసర్ శ్రీకాంత్‌గౌడ్



ఈ సేవా చౌరస్తాలో స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నేతలు

జోన్ బృందం: మల్కాజిగిరి పరిధిలోని జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయంలో డీసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ఆకుల నర్సింగరావు, జగదీష్‌గౌడ్, బద్దం పుష్పలతారెడ్డి, శిరీషాజితేందర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి సర్వేసత్యనారాయణ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్‌చార్జి నందికంటి శ్రీధర్, కాంగ్రెస్ సర్కిల్ అధ్యక్షుడు జేడీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు. టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కనకారెడ్డి, బీజేపీ ఆధ్వర్యంలో, టీడీపీ ఆధ్వర్యంలో సఫిల్‌గూడలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు మండల రాధాకృష్ణ యాదవ్, టీఆర్‌ఎస్ కేవీ ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్ నాయకుడు మురుగేష్ జెండాలను ఆవిష్కరించారు. మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ జానకిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. డిఫెన్స్‌కాలనీలోని కార్యాలయంలో తహసీల్దార్ అష్ఫాక్ అహ్మద్, వాయుపురిలోని ఆర్డీవో కార్యాలయంలో మధుసూదన్, శివసాయినగర్‌లోని డీసీపీ కార్యాలయంలో ఉమామహేశ్వర్ శర్మ, నేరేడ్‌మెట్ పోలీసు స్టేషన్‌లో సీఐ జగదీశ్ చందర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వినాయక నగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి, పలు పార్టీల నాయకులు, కాలనీల సంఘాలవారు జెండాను ఎగురవేశారు.

- అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో, పాఠశాలల్లో, కాలనీలలో, బస్తీలలో, జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నళిని పద్మావతి, ఈఈ అనిల్‌రాజ్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్‌రెడ్డి, జితేంద్రనాథ్, సబితాకిషోర్, కో ఆప్షన్‌మెంబర్ జ్యోతి శ్రీనివాస్ గౌడ్, ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.
- అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎస్‌ఐలు రమేష్, లక్ష్మీనారాయణ, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- బీజేపీ కార్యాలయం వద్ద నాయకులు రాజసింహారెడ్డి, జగదీష్, మాధవ్, శ్రీశైలం, దండుగుల వెంకటేష్, సంతోష్‌గౌడ్ తదితరులు జెండాను ఆవిష్కరించారు.
- అల్వాల్ ఈ సేవా చౌరస్తా వద్ద టీడీపీ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల రాధాకృష్ణ, సూరి, గొల్లగూడ శ్రీను, వెంకటేష్ గుప్త, రామ క్రిష్ణ, సర్వేష్ యాదవ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.
- ఓల్డ్ అల్వాల్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో జరిగిన జెండా వేడుకలో శ్యామ్, శ్రీనివాస్ వర్మ, దేవ్‌కుమార్, ప్రభు, వర, సన్ని, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.
- యాప్రాల్ బస్టాండ్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల మల్లేష్ యాప్రాల్, కౌకూర్‌లలో జెండాలను ఆవిష్కరించారు. టీడీపీ డివిజన్ అధ్యక్షుడు భిక్షపతి గౌడ్, బి.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. బాలాజీనగర్‌లోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మల్లేష్, ఉప సర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్త జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర్‌రావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.
- వెంకటాపురం డివిజన్ పరిధిలో కార్పొరేటర్ సబిత కిషోర్ జెండాను ఎగురవేశారు. కాలనీల అధ్యక్షులు క్రిస్టఫర్, అనిల్‌రెడ్డి, శ్రీనివాసరావు, రాజు, విశ్వనాథం, నాయకులు మీననాయుడు, ప్రసున, రఘునాథ్, శివ, మల్లేశం, పద్మావతి, లావణ్య, లక్ష్మన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



భాష్యం స్కూల్లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శిరీషాజితేందర్ రెడ్డి



ఆర్‌పురం ఆఫీసర్స్‌కాలనీలో జెండా వందనం చేస్తున్న రాష్ట్ర ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ కో కన్వీనర్ గోపు రమణారెడ్డి



వినాయక నగర్ డివిజన్‌లో జెండా వేడుకలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ పుష్పలతారెడ్డి, నాయకులు



సంతోష్‌మానగర్ కాలనీ చౌరస్తాలో..

- సుభాష్‌నగర్ డొడ్డి అల్వాల్ పాఠశాలలో జెండా వేడుకలో కార్పొరేటర్, సీపీ కళకారుడు అశోక్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రాజీవ్, విద్యా కమిటీ చైర్మన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.
- నేరేడ్‌మెట్, వినాయక నగర్ డివిజన్లలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండాలను ఆవిష్కరించారు. నేరేడ్‌మెట్ డివిజన్‌లో కార్పొరేటర్ శ్రీదేవి, టీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ వివిధ పార్టీలు, కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు జెండాలను ఆవిష్కరించారు.

తాగునీరు వృథా..



చందాబాగ్ కాలనీ ప్రభుత్వ పాఠశాల ముందు పారుతున్న తాగునీరు

మౌలాలి : ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన మంచినీటి అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమైనప్పటికీ వాటి నిర్వహణ లోపాలతో నీటి వృథా సుమారు 40 శాతంగా అధికారులు చూపుతున్నారు. ఇందులో ముఖ్యంగా లీకేజీలతోనే వృథా శాతం అధికంగా ఉంటుంది. ఈ లీకేజీలను అరికట్టడంతోనే నీటి వృథాను తగ్గించవచ్చు అలా కాకుండా అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఈ లీకేజీలకు మరమత్తులను చేసే విషయాన్ని గురించి సంబంధిత అధికారులకు ఎన్నిమార్లు తెలిపినా పట్టించుకోలేని ధోరణితో వ్యవహరిస్తున్నారని ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. మౌలాలి డివిజన్‌లోని చందాబాగ్, ప్రగతినగర్, షఫీనగర్, భరత్‌నగర్, గాంధీనగర్, ఓల్డ్ సఫిల్‌గూడ, సుధానగర్, సంతోష్‌మానగర్ కాలనీలలో ప్రతి రోజు, నీటిని విడుదల చేసిన ప్రతి సారి మంచినీటి పైప్‌లైన్ల లీకేజీల కారణంగా వందలాది లీటర్ల త్రాగునీరు రోడ్లపై వృథాగా పారుతుంది. ముఖ్యంగా చందాబాగ్ కాలనీలో రోడ్డు మొత్తం త్రాగునీరు పారుతున్న ఎలాంటి చర్యలు లేవన్నారు. ఇలా వందలాది లీటర్ల మంచినీరు రోడ్లపై వృథాగా పారుతుండడంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోని మంచినీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ముత్యాలరావు సేవలు మరువలేనివి

జయంతి వేడుకలో జేజేనగర్ సొసైటీ నాయకులు

నేరేడ్‌మెట్: ఇందిరాగాంధీ ప్రభుత్వంలో రక్షణ శాఖ సహాయ మంత్రిగా పనిచేసిన దళిత నాయకుడు స్వర్గీయ జేబీ ముత్యాలరావు దళితులు కోసం చేసిన సేవలు మరువలేనవని జేజే నగర్ సొసైటీ నాయకులు కొనియాడారు. మంగళవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జేజేనగర్‌లోని ముత్యాలరావు విగ్రహం దగ్గర కాలనీ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ నాయకులు మాట్లాడుతూ దళితులకు నివాసాలు కల్పించాలనే లక్ష్యంతో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి వారికోసం 30 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇప్పించి జేజేనగర్ సొసైటీ ఏర్పాటుకు కృషి చేసిన గొప్ప వ్యక్తియన్నారు. సొసైటీవారు ముందుగా 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను ఎగర వేసి జెండా వందనం చేశారు. అనంతరం ముత్యాలరావు జన్మదిన వేడుకలలో భాగంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఆలాపుల డేవిడ్, ప్రధాన కార్యదర్శి కె వామనాచారీ, ఉపాధ్యక్షుడు కృష్ణ, కోశాధికారి పిచ్చయ్య ముత్తువేలు, డైరెక్టర్లు పురుషోత్తమరావు, కిషోర్, డాక్టర్ సి నర్సింహులు, రాము, బాలసుందర్, సొసైటీ సభ్యులు భూమేందర్, ఉమేష్, లక్ష్మీనారాయణరెడ్డి, బాలా ఇతర నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న సొసైటీ నాయకులు


కార్యక్రమాలను తిలకిస్తున్న మంత్రి, కలెక్టర్, తదితరులు


విద్యార్థులతో మంత్రి, అధికారులు


పోలీసుల గౌరవ వందనం


విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన


ప్రత్యేక అలంకరణలో విద్యార్థులు

రెపరెపలాడిన

త్రివర్ణ పతాకం

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం 71 స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖామాత్యులు నాయిని నర్సింహారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన పలు శాఖల్లోని అధికారులు, ఉద్యోగులు, పారిశ్రామిక వేత్తలు, గ్రామపంచాయతీలకు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులకు హోంమంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు ప్రశంసా పత్రాలు అందజేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, శిశు సంరక్షణ శాఖ, ఉద్యాన శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రముఖులు హాజరైయ్యారు.




ఎన్‌సీసీ క్యాడెట్ల మార్చ్‌ఫాస్ట్


భారత్ మాత అలంకరణలో విద్యార్థిని


ప్రత్యేక అలంకరణలో విద్యార్థుల ప్రదర్శన


హాజరైన ప్రముఖులు





జాతీయ జెండాతో విద్యార్థుల ప్రదర్శన


విద్యార్థుల ప్రదర్శనలు




మహిళకు కుట్టుమిషన్ అందజేస్తున్న మంత్రి


ప్రత్యేక ప్రదర్శనలో విద్యార్థులు


అమరవీరుల వేషధారణలో విద్యార్థులు

పొన్నాల్ పాఠశాలకు బెంచీలు విరాళం

శామీర్‌పేట రూరల్ : శామీర్‌పేట మండలం పొన్నాల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఆదే గ్రామానికి చెందిన యార్లగడ్డ రాధాకృష్ణ జ్ఞాపకార్థం భార్య అజేయలక్ష్మీ ఐదు బెంచీలను విరాళంగా ఇచ్చారు. అంతేగాక ఐదో తరగతిలో మొదటి, ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదు పురస్కారాన్ని ఆమె అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవ మాట్లాడుతూ పాఠశాలకు సహకరిస్తున్న గ్రామస్థులకు కృతఘ్నతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహ, ఉప సర్పంచ్ రమేష్, మండల విద్యాధికారి వసంతకుమారి, ఎంపీటీసీ తిరుమలమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ ప్రేమగిరి, వార్డు సభ్యులు ప్రభాకర్, రమేష్, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, సామాజిక కార్యకర్త నారాయణరెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శివవీరప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాడవాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



మేడ్చల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

- సాంస్కృతిక విద్యార్థుల కార్యక్రమాలు
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఎగిరిన త్రివర్ణ పతాకం
- ర్యాలీలు నిర్వహించిన విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు

మేడ్చల్ : 71వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు మంగళవారం మండలంలో ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మేడ్చల్ నగరపంచాయతీ వద్ద ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ విజయలక్ష్మీ జాతీయజెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ విష్ణువర్దన్ రెడ్డి, పోలీస్‌స్టేషన్ ఎదుట సీఐ వెంకట్‌రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఎదుట చైర్మన్ సత్యనారాయణ జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నగరపంచాయతీ కార్యాలయంవద్ద ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నూతన వాహనాలను ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జెండాను ఎగురవేశారు. మేడ్చల్ కోర్టువద్ద, సొసైటీ కార్యాలయంవద్ద ఘనంగా జాతీయ జెండాను ఎగురవేశారు. డబిల్‌పూర్ గ్రామంలో ఉత్తమ విద్యార్థులకు సర్పంచ్ రాజమల్లారెడ్డి నగదు పురస్కారాలను అందజేశారు. పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆటో యూనియన్ నేతలు, కార్మిక సంఘాలు పరిశ్రమలవద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. జడ్పీటీసీ శైలజ, మేడ్చల్ నగర పంచాయతీ కమిషనర్ రాంరెడ్డి, ఎండీవో దేవసహాయం, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ జెండాను ఆవిష్కరించారు.



కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ తదితరులు

150 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

కాగా స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్‌లో మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు వందలాది మంది విద్యార్థులు జెండాను భుజాన ఎత్తుకుని మేడ్చల్ పట్టణం లోని పలు వీధుల్లో, జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.నరేష్, భాస్కర్, సంతోష్, నర్సింగ్ రావు, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో...

శామీర్‌పేట రూరల్ : శామీర్‌పేటలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంవద్ద ఎంపీపీ చంద్రశేఖర్, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, విద్యా కేంద్రంలో ఎంఈవో వసంతకుమారి, మండల మహిళా సమాఖ్య భవనంపై అధ్యక్షురాలు శ్రీదేవి, రైతు సహకార సంఘం ఎదుట చైర్మన్ వంగ పెంటారెడ్డి, ప్రభుత్వ ప్రాథమిక అస్పత్రి వద్ద వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి, పంచాయతీ కార్యలయంవద్ద సర్పంచ్ కిషోర్, జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద హెచ్ఎం దానయ్య, ప్రాథమిక పాఠశాలలో హెచ్.ఎం. శ్రీలక్ష్మీ, తూంకుంట లోని రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ వద్ద ఓఎస్‌డీ డాక్టర్ నర్సయ్య, తుర్కపల్లి పర్నాడు సరస్ అనాథాశ్రమంలో వ్యవస్థాకురాలు సువార్త, అలాగే మండలంలో వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, పాఠశాలల్లో హెచ్ఎంలు అత్యంత ఉత్సాహంగా జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు జాతీయా గీతాన్ని అలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో జ్యోతి, ఈవోఆర్‌డీ మాల్లీకార్జున్, డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, ఆర్ఐ సందీప్‌రెడ్డి, వీఆర్వోలు, ఎంపీటిసీలు, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

'సరస్'లో సాంస్కృతిక కార్యక్రమాలు

కాగా పంద్రాగస్టు సందర్భంగా తుర్కపల్లి పరిధిలోని సరస్ అనాథశ్రమంలో అనాథ బాలలు, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శామీర్‌పేట మండలంలో...

శామీర్‌పేట రూరల్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శామీర్‌పేట మండలంలోని పలు గ్రామా ల్లో ప్రజాప్రతినిదులు, విద్యార్థులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కుల సంఘాల పెద్దలు, యువజన సంఘాల సభ్యులు పెద్దఎత్తున ర్యాలీలు నిర్వహించి ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో పురవీధులగుండా భారత్‌మాతాకి జై, మహత్మా గాంధీకి జై అంటూ నినాదాలు చేశారు. వివిధ వేషాదారణలతో చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ కటికెల శ్యామల ఆధ్వర్యంలో పంచాయతీ ఎదుట జెండాను ఎగురవేశారు. మూడుచింతలపల్లిలో సర్పంచ్ పద్మాలక్ష్మారెడ్డి, కేశవరంలో సర్పంచ్ మంజుల మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. జగ్గన్‌గూడలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ మండపంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఉద్దెమర్రి, జగ్గన్‌గూడ, కొల్తూర్, పొన్నాల్, ఆద్రాస్‌పల్లి, నారాయణపూర్, అనంతారం గ్రామపంచాయతీల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు అశోక్, శశికళ, రాణిమల్లేష్‌గౌడ్, నర్సింహ, పత్తి యాదగిరి, భాగ్యలక్ష్మి, సునీతనవీన్ జెండాను ఆవిష్కరించారు. నాయి బ్రాహ్మణుల సంఘం కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చిటుకుల సత్యం నాయి, మండల అధ్యక్షుడు ఉద్దెమర్రి క్రిష్ణ నాయి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఆద్రాస్‌పల్లి గ్రామంలో రెబల్ యూత్ ఆధ్వర్యంలో దుర్గేష్ జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు నర్సింహులు, మురళీగౌడ్, భూపాల్‌రెడ్డి, శ్రావణ్, ఐలయ్య, మల్లేష, సద్గుణారెడ్డి, ఎంపీటీసీలు సక్రిలక్ష్మణ్, లతావెంకటేష్, ఇర్రి రవీందర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, చంద్రమ్మ, లక్ష్మాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌ప్రభాకర్, విద్యా కమిటీ చైర్మన్ బండి జగన్నాథం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శామీర్‌పేట మండల కార్యాలయాల వద్ద జెండావందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రనిధులు



శామీర్‌పేట్ మండల పరిషత్ వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ చంద్రశేఖర్



తుర్కపల్లి సరస్ అనాథాశ్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



లక్ష్మాపూర్‌లో జెండాను ఎగురవేస్తున్న శ్యామల



అనంతారంలో జెండాను ఎగురవేస్తున్న క్రిష్ణనాయి



జగ్గన్నగూడలో జెండాను ఎగురవేస్తున్న శ్రీనివాస్‌గుప్త



డ్యాన్సు చేస్తున్న లక్ష్మాపూర్ పాఠశాల విద్యార్థినులు

అభివృద్ధి పథంలో నడుద్దాం



.కలెక్టరేట్ ఆవరణలో స్టాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

● పేదల సంక్షేమ కోసం కార్యక్రమాలు అమలు
● గొల్ల, కురుమలకు చేయూత
● ఒంటరి మహిళలకు ఆసరా
● స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి

కీసర రూరల్ : అభివృద్ధిపథంలో నడుద్దామని రాష్ట్ర హోంశాఖామాత్యులు నాయిని నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో 71 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తన సందేశంలో దేశానికి స్వాతంత్ర్య సాధనలో అశువులు బాసిన అమరులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఐదు రహదారులతో, రెండు రైల్వే లైనులతో, పొడవైన ఓఆర్ఆర్‌తో 'మాపుల్ లీఫ్' ఆకారంతో, చక్కని సౌకర్యాలతో జిల్లా పరిపాలనకు సౌలభ్యంగా ఉందన్నారు. జిల్లాలో 9,600 పరిశ్రమలలో రూ.19.28 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులతో 5 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని చెప్పారు. జిల్లాలో టిఎస్ఐపాస్‌లో భాగంగా 1026 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివిధ శాఖల నుంచి 1390 అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో 20 వేల ఎకరాలలో పంటల సాగుతో 16 వేల రైతు కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నాయన్నారు. వీరి సంక్షేమం కోసం రూ.40 కోట్లు రుణమాఫీ చేశామని తెలిపారు. ఉద్యాన, పాడి రైతులకు 2017-18 సంవత్సరానికి రూ.600 కోట్లు రుణాలు అందించేందుకు ప్రణాళిక తయారు చేశామని అన్నారు. మిషన్ కాకతీయ పథకంలో రూ.43 కోట్లతో 165 చెరువులకు మరమ్మతులు చేపట్టి, 144 చెరువుల పనులు పూర్తిచేశామని చెప్పారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బలహీన వర్గాల అభ్యున్నతికి రూ.2000 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఏటా 1,01,598వేల మంది వివిధ రకాల పింఛన్‌దారుల కోసం రూ.12.27 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. బలహీన వర్గాల అభ్యున్నతికై 37 గురుకుల పాఠశాలలు, ఎనిమిది మైనారిటీ, ఐదు బీసీ, నాలుగు ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలలు అదనంగా మంజూరీ చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులను ప్రారంభించామని అన్నారు. జిల్లాలో 127 ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడంతో పాటు, వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లాకు 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మాతా శిశు మరణాలు తగ్గించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో అమ్మఒడి-కేసీఆర్ కిట్‌ల పంపిణీ నూతన పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం జరిగాక మగపిల్లాడు పుడితే రూ.12వేలు, అమ్మాయి పుడితే రూ.13 వేలతో పాటు కేసీఆర్ కిట్లను అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఈ పథకం ద్వారా 396 కేసీఆర్ కిట్లను పంపిణీ చేశామని వివరించారు. పేద పిల్లలు, స్త్రీ సంక్షేమం కొరకు జిల్లాలో 739 అంగనవాడీ కేంద్రాల్లో 95వేల మంది పిల్లలకు, 15 వేలు మంది గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 636 రేషన్‌షాపుల ద్వారా 15.96 లక్షల మంది జనాభాకు 4.82 లక్షల రేషన్‌కార్డులతో నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కొత్తగా 6,746 రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, 35 వేలకు పైగా కుటుంబ సభ్యులను కొత్తగా రేషన్ కార్డుల్లో పేరు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాల్లో ఈ-పాస్ మిషన్‌లను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ-పాస్ మిషన్‌ల ద్వారా సరైన లబ్ధిదారులను గుర్తించి సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికి నల్లా ద్వారా పరిశుద్ధమైన గోదావరి నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఓఆర్ఆర్ అవతల ఉన్న 104 గ్రామాలకు పరిశుభ్రమైన గోదావరి నీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 98 గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న హెచ్ఎండీఏ పరిధిలోని అన్ని గ్రామాలకు 2018 సంవత్సరం వరకు 200 కోట్ల రూపాయాలతో తాగునీరు సరఫరా చేయుటకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఇళ్లు లేని కుటుంబాలకు రూ.1300 కోట్ల ఖర్చుతో 25,190 డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించుటకు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇప్పటికే 16,000 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధితో శామీర్‌పేట మండలం కేశవరం, లక్ష్మాపూర్, మూడుచింతలపల్లి గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు వ్యక్తిగత అవసరాలను సమకూర్చేందుకు దాదాపు 62 కోట్ల నిధులను ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ మూడు గ్రామాల్లో అదనంగా ప్రతి గ్రామానికి వంద డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో కాలుష్యాన్ని నివారించి, మంచి ఆరోగ్యమైన పర్యావరణాన్ని కల్పించుటకు హరితహారం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు వెల్లడించారు. హరితహారం పథకంలో భాగంగా గత సంవత్సరంలో 68 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. ఈ సంవత్సం హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, గ్రామీణ ప్రాంతాలతో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రచించినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు 60 లక్షలకు పైగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏ ఆధారంలేని ఒంటరి మహిళలకు ప్రతి నెల రూ.1000 పింఛన్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పథకంతో జిల్లాలో 4,052 మంది మహిళలకు పింఛన్‌లను అందజేస్తుంది. జిల్లాలోని యాదవ, కురుమ, గొల్లకు అభివృద్ధికి 75 శాతం సబ్సిడీతో గొర్రెల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 68 సంఘాలను ఏర్పాటు చేసి 2945 యూనిట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 663 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామని తెలిపారు. మిగతా యూనిట్లను రాబోయే కాలంలో అందజేయనున్నట్లు వెల్లడించారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణలో భాగంగా జిల్లాలోని 77 గ్రామ పంచాయతీల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టినట్లు మంత్రి చెప్పారు. అన్ని గ్రామ పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి బహిరంగ మలవిసర్జన లేని గ్రామ పంచాయతీలుగా ప్రకటించినట్లు తెలిపారు. హైదరాబాద్ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని డ్వాక్రా మహిళా సంఘాల ఉత్పత్తులకు మంచి గిరాకీ ఉంటుందని అన్నారు. అందుకు దీటుగా జిల్లాలోని మహిళలకు తర్ఫీదునిచ్చి గిరాకీల వస్తువులను తయారు చేయించుట జరుగుతుందన్నారు. వైద్య, వినోద రంగాలకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. రోజురోజుకు శరవేగంగా పెరుగుతున్న జనాభా, నివాసానికి దీటైన వాతావరణాన్ని కల్పించుటకు, జిల్లాలోని గ్రామాల్లో కావలిసిన మౌలి సదుపాయాలు కల్పించి, డ్రైనేజీ, చెత్త నివారణ, చెట్లు నాటుట తదితర వసతులతో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ప్రయత్నం జరుగుతున్నదని తెలిపారు. మన జిల్లాలో వెలుగొందుతున్న ప్రసిద్ధ కేసరగిరి రామలింగేశ్వరస్వామి పుణ్య క్షేత్రం, శామీర్‌పేట చెరువు, నారపల్లి, శామీర్‌పేట జింకల పార్కులు, వివిధ రిసార్టులతో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా టూరిజం అభివృద్ధికి చక్కటి అవకాశాలు కలిగి ఉన్నదన్నారు. జిల్లాను అన్ని రంగాల్లోనూ అభివృద్ధిపరిచేందుకు సహకరిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సెరినిటీ నాగారం(నేషనల్ ఇంటిగ్రేషన్), సెరినిటీ హైస్కూల్ కీసర(దేశం మనదే), జడ్పీ హైస్కూల్ కుషాయిగూడ(హరితహారం), శ్రీ చైతన్య స్కూల్ ఈసీఐఎల్(ఐలవ్ మై ఇండియా), సీఆర్‌పీఎఫ్ స్కూల్ శామీర్‌పేట(నేషనల్ ఇంటిగ్రేషన్) విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టున్నాయి. విద్యార్థులు దేశభక్తిని చాటేలా ఇచ్చిన ప్రదర్శనలు వేడుకలలో ప్రధానంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న పాఠశాలలకు, విద్యార్థులకు మెమొంటోలను అందజేశారు.

విశిష్ట సేలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన పలు శాఖల్లోని అధికారులు, ఉద్యోగులు, పారిశ్రామిక వేత్తలు, గ్రామ పంచాయతీలకు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులకు హోంమంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు ప్రశంసా పత్రాలు అందజేశారు. హరితమిత్ర అవార్డులో భాగంగా జిల్లా అటవీశాఖ అధికారి వి .కృష్ణకు లక్ష రూపాయల నగదుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కుత్బుల్లాపూర్ మండలానికి, ఇన్ఫోసిస్ సంస్థకు రూ.2లక్షల నగదు అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. డీపీఓ సరేష్ మోహన్, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ సుధాకర్, కలెక్టరేట్ సీనీయర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర్‌రెడ్డి, కలెక్టరేట్ డ్రైవర్ గోపాల్‌కు రాష్ట్ర ప్రభుత్వ ఇన్సెంటివ్ అవార్డులను మంత్రి అందజేశారు. విధినిర్వహణలో ఉత్తమ సేవలందించిన జిల్లా రెవెన్యూ అధికారి సురేందర్‌రావుకు ప్రశంసా పత్రాన్ని మంత్రి అందజేశారు.

స్టాల్స్ సందర్శన

జిలా గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, శిశు సంరక్షణ శాఖ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎంపీ.మల్లారెడ్డి కలెక్టర్ యం.వి.రెడ్డి, పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్‌లతో కలిసి ప్రారంభించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తి చేసిన వస్తువులను కొనుగోలు చేశారు. స్వయం సహాయక గ్రూపులు తయారు చేసిన తెలంగాణ వంటకాలను కొనుగోలు చేసి రుచి చూశారు.

శిశు సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో..

జిల్లా శిశు సంరక్షణ మహిళాభివృద్ధి శాఖ అధికారి కృపా స్వరూపారాణి ఆధ్వర్యంలో అధ్యర్యలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో వికలాంగులకు మూడు ట్రై సైకిళ్లను, ఐదు వినికిడి యంత్రాలను మంత్రి, కలెక్టర్, ఎంపీలు పంపిణీ చేశారు.

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో..

గుడుంబా వ్యాపారాన్ని మానిన వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఎస్టీ వెల్ఫేర్ శాఖా ఆధ్వర్యంలో ఆటోలను పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్, మేడ్చల్ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిదులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు కాశీవిశ్వనాథంకు సన్మానం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న సమరయోధులు మల్కాజ్‌గిరికి చెందిన మల్లాది, కాశీవిశ్వనాథ్ మంత్రి నాయని నర్సింహారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డి ఆయనను పుష్పగుచ్ఛంతో పాటు శాలువతో ఘనంగా సన్మానించారు.

అవినీతి అంతమైతేనే నిజమైన అభివృద్ధి



కార్యాలయం ప్రారంభోత్సవంలో నియోజకవర్గ కాంగ్రెస్ నేతలతో కేఎల్లార్

● మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

మేడ్చల్ : అవినీతి అంతమైతేనే దేశంలోనే నిజమైన అభివృద్ధి వస్తుందని సమానత్వం కోసం పాటుడుపడుతున్న ప్రభుత్వాలు కరువైపోతున్నాయని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ అన్నారు. మంగళవారం మేడ్చల్ పట్టణంలో జాతీయరహదారి వెంబడి మాజీ మండల అధ్యక్షుడు సద్ది సంజీవరెడ్డి భవనంలో కేఎల్లార్ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు వరుదారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కేఎల్లార్ మాట్లాడుతూ.. నేడు ప్రతి ఒక్కరు ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నదని, ప్రశ్నించి, నిలదీసి, తిరగబడితేనే ప్రజాస్వామ్యం రక్షించబడుతుందన్నారు. భయభ్రాంతులకు గురౌతు బతకాల్సిన అవసరం లేదన్నారు. ఎంతోమంది బలిదానాలతో దేశాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని సాదించుకున్నామన్నారు. దేశంలో రోజురోజుకు అసమానతలు పెరుగుతున్నాయన్నారు. మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎటువంటి పనులు జరుగుతున్నాయో ప్రజలకు వివరాంచాల్సిన అవసరం ఉందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీనన్నా నెరవేర్చిందా అని ఆయన ప్రశ్నించారు. దళిత ముఖ్యమంత్రి, మూడు ఎకరాల భూమి, లక్ష ఎకరాలకు సాగునీరు హామీలు ఏమయ్యాయన్నారు. రాష్ట్రంలో స్వతంత్రంగా ఏమీ చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. మృతిచెందిన రైతు కుటుంబాలకు సంఘీభావంగా కోదండరాం యాత్ర చేస్తుంటే అరెస్టు చేస్తున్నారన్నారు. ఇసుక, డ్రగ్స్, భూ మాఫియాలో అంతా కేసీఆర్ బంధువులేనన్నారు. నేరెళ్ల ఘటనలో బడుగులు జీవితాలు లారీ చక్రాల కింద నలిగిపోతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కు వెళ్లే దారిలో ఉన్న గ్రామాలకు మాత్రమే కాకుండా అన్ని గ్రామాలకు అదే విధంగా నిధులు ఇవ్వాలన్నారు. తన పోరాటంతోనే లక్ష్మాపూర్ రోడ్డు బాధితులకు, కేశ్వాపూర్ రిజర్వాయర్ బాధితులకు డబ్బులు వచ్చాయన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్లాంట్‌లతో నేడు దేశంలో ఎక్కడా కరెంటు కొరత లేదని కొన్ని ప్లాంట్లను మూసివేశారన్నారు. ఇంటింటికి కాంగ్రెస్ పేరుతో త్వరలోనే కార్యక్రమాన్ని చేపడుతామన్నారు.

కేఎల్లార్‌ను చూసి దడుచుకునే సీఎం సభలు

కేఎల్లార్‌ను చూసి దడుచుకునే సీఎం కేసీఆర్ శామీర్‌పేట మండలంలోని పలు గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అవినీతి మచ్చలేని కేఎల్లార్ వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయమని గ్రహించిన కేసీఆర్ గ్రామాల బాట పట్టారన్నారు. సమావేశంలో ఘట్‌కేసర్, శామీర్‌పేట మండలాల అధ్యక్షులు మహేశ్‌గౌడ్, సుదర్శన్, నాయకులు మహేందర్‌రెడ్డి, రాగజ్యోతి, అశోక్, సద్ది సంజీవరెడ్డి, నారెడ్డి కొండల్‌రెడ్డి, రొయ్యపల్లి మల్లేశ్ గౌడ్, పోచయ్య, జకట మల్లేష్, నాగమణి, లింగం, లక్ష్మీనారాయణ, టీఎస్సార్, సుబ్బారావు, ముజీబ్, భగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

● జాతీయ జెండాను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం మహమూద్ అలీ

● వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): జిల్లాలోని గచ్చిబౌలి స్టేడియంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఈ వేడుకలకు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ హాజరై ఉదయం 10 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు తెలంగాణ హరితహారం ర్యాలీని నిర్వహించారు. అనంతరం పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. గ్రామీణాభివృద్ధి, ఎస్సీ కార్పోరేషన్, గ్రామీణ నీటి సరఫరా, అగ్నిమాపక, పశుసంవర్ధక శాఖ, మెడికల్ అండ్ హెల్త్ శాఖ శకటాలను ప్రదర్శించారు. వైద్యులు రుబెల్లా టీకా విశిష్టతను వివరించారు. ప్రభుత్వాసుపత్రుల్లోనే గర్భిణులకు అందించే సేవలు, కేసీఆర్ కిట్, అమ్మఒడి ప్రాముఖ్యతను ప్రదర్శన ద్వారా తెలియజేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ నిర్వహించిన శకటం ద్వారా మిషన్ భగీరథ పరుగులు, ఇంటింటికీ నీటి సరఫరా విధానాన్ని తెలియజేసే విధంగా వివరించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా కురుమ, గొల్ల యాదవులకు 75 శాతం సబ్సిడీ ద్వారా అందిస్తున్న గొర్రెల పథకం విశిష్టతను ప్రదర్శన ద్వారా వివరించారు. గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో హోం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అభికా ఏర్పాటు చేసిన బ్యాగులను (పత్తితో చేసిన బ్యాగులు) ప్రదర్శించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జీవనియంత్రణ ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోధులకు పూలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు (1806 సంఘాలకు రూ.40.56 కోట్లు) డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందజేశారు. హరిత మిత్ర అవార్డులతో పాటు స్వచ్ఛ విద్యాలయాలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మెరిట్ సర్టిఫికెట్ పంపిణీ చేశారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను డిప్యూటీ ఎసీఎంతో పాటు జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ సందీప్ శాండీల్య అందజేశారు. శ్రీనిధి బ్యాంకు ద్వారా ఐదు మంది విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. గచ్చిబౌలితో పాటు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, పోలీస్టేషన్లు, ఐసీడీఎస్, మండల పరిషత్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, తహసీల్దారు, కోర్టు, బ్యాంకులు, ఆసుపత్రులు, సహకారం సంఘాలు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద మువ్వెన్నల జెండాను అవిష్కరించారు. నియోజకవర్గ కేంద్రాల్లో స్థానిక ఎమ్మెల్యేలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మందుగా ఎల్బీనగర్‌లోని బహదూర్‌గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'మేర దేశ్క తిరంగ్ ఆయే' అనే సాంగ్‌పై డ్యాన్స్ చేశారు. అలాగే హైదర్‌షాకోట్‌లోని ఎస్ఎంపీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'మనదేశం.. మన భారత దేశం' అనే సాంగ్‌పై ప్రదర్శన నిర్వహించారు. అలాగే బడంగ్‌పేటలోని శ్రీగాయత్రీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'వందేమాతరం' అనే సాంగ్‌పై డ్యాన్ చేశారు. వనస్థలిపురంలోని నాగార్జున ఉన్నత పాటశాల విద్యార్థులు 'హీస్ దేశ్‌హై వీర్ జవనోఖ' అనే పాటపై డ్యాన్స్ చేశారు. చివరగా శంకర్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన తెలంగాణ బోనాల ప్రదర్శన, డ్యాన్స్ అక్కడున్నవారిని ఆకట్టుకున్నాయి. తెలంగాణలోని సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఎల్లమ్మ, మల్లమ్మ, పోచమ్మ, దుర్గమ్మ, మైసమ్మలకు బోనాల సమర్పన, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులను డిప్యూటీ సీఎంతో పాటు కలెక్టర్ రఘునందన్‌రావు అభినందించారు. అనంతరం బహుమతులను ప్రధానం చేశారు.

వికలాంగ విద్యార్థులకు మూడు చక్రాల వాహనాల పంపిణీ

వికలాంగుల శాఖ ఆధ్వర్యంలో 9 మంది వికలాంగ విద్యార్థులకు మూడు చక్రాల వాహనాలను డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, పోలీసు కమిషనర్ సందీప్ శాండీల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. చెంపాపేట్‌కు చెందిన ఎస్. లక్ష్మీ, సరూర్‌నగర్‌లోని భగత్‌సింగ్ నగర్‌కు చెందిన యు. మల్లయ్య, చెంపాపేట్‌కు చెందిన ఎండీ రక్మోద్దీన్, మహేశ్వరం మండలం మక్తకంచ తాండాకు చెందిన ఆర్. శంకర్, ఇబ్రహీంపట్నం పరిధిలోని పటేల్‌గూడకు చెందిన కె. సునిత మూడు చక్రాల వాహనాలను పొందారు. అలాగే కొత్తూరు మండలం కడిచర్లకు చెందిన పి. శేఖర్, బొంరాస్‌పేట మండలం ఎంకపల్లికి చెందిన జి. రమేష్, సరూర్‌నగర్ పరిధిలోని చంపాపేట్‌కు చెందిన జి. నాగేశ్, చంపాపేట్‌కు చెందిన డి. శ్రవంతికి మూడు చక్రాల వాహనాలను అందజేశారు.

ఎస్సీ కార్పొరేషన్ కింద వాహనాలు, రుణాలు..

ఎస్సీ కార్పోరేషన్ కింద లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు. కొందుర్గు మండలం వెంకియాల్‌కు చెందిన టి. రామక్రిష్ణ, పికప్ వ్యాన్, అలాగే శ్రీ ఘనాపూర్‌కు చెందిన రమేష్‌కు కార్ టాక్సీ అందజేశారు. అదే విధంగా మొయినాబాద్ మండలం బాకారం గ్రామానికి చెందిన శ్రీగిరి శ్రీనివాస్‌కు సెంట్రింగ్ అండ్ రూఫ్ మేకింగ్ యూనిట్‌ను అందజేశారు. రాజేంద్రనగర్ శివరాంపల్లి జాగీర్‌కు చెందిన మధ్యల స్వర్ణ, శారీ బిజినెస్ చేసుకునేందుకు రూ. 2 లక్షల రుణాన్ని అందజేశారు. శేరిలింగంపల్లికి చెందిన మద్దూరు సుధాకర్‌కు మినీ సూపర్ బజార్ ఏర్పాటు కోసం రూ. 5 లక్షల రుణాన్ని అందించారు. శేరిలింగపల్లిలోని చందానగర్‌కు చెందిన కె. సుధారాణికి క్లాత్ అండ్ రెడిమేడ్ గార్మెంట్స్ బిజినెస్ కోసం రూ. 2 లక్షల రుణాన్ని అందించారు. కొందుర్గు మండలం రేగడి చిలకమర్రికి చెందిన పి. జంయ్యకు డేయిరీ ఏర్పాటు కోసం రూ. 4 లక్షల రుణాన్ని అందించారు. అదే విధంగా మొయినాబాద్ మండలం బాకారం జాగీర్‌కు చెందిన ఈ స్వరూపకు బుక్స్ అండ్ స్టేషనరీ ఏర్పాటుకు రూ. 2 లక్షలు, కె. నర్సిహకు డేయిరీ ఏర్పాటు కోసం రూ. లక్షల రూపాయల రుణాన్ని డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, పోలీసు కమిషనర్ సందీప్ శాండీల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అందజేశారు.

గుడుంబా మానేసిన కుటుంబాలకు..

గుడుంబా తయారీ మానేసిన ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం రూ. 2లక్షల ఆర్థిక సహాయాన్ని అందించింది. అందులో భాగంగా గిరిజనాభివృద్ధి శాఖ ద్వారా లబ్దిదారులకు వాహనాలను పంపిణీ చేయటం జరిగింది. ఆమనగల్లు మండలం పులిగోనిపల్లికి చెందిన బి. శంకర్‌కు ట్రాక్టర్‌ను అందజేశారు. తలకొండపల్లి గ్రామానికి చెందిన ఎస్ కలమ్మకు కారు టాక్సీని అందించారు. అదే విధంగా రాజేంద్రనగర్ మండలం కిస్మత్‌పూర్‌కు చెందిన ఎం. శ్రీనివాస్‌నాయక్ జీరాక్స్ మిషన్, రాజేంద్రనగర్ మండలం గగన్‌పహాడ్‌కు చెందిన ఎస్ దేవికి విస్తరాకుల యంత్రాన్ని అందజేశారు. రాజేంద్రగనర్ మండలం అత్తాపూర్‌కు చెందిన అంబీబాయికి టైలరింగ్ కోసం కుట్టుమిషన్లనుఅందజేశారు.

మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ఆటోలు..

మైనార్టీ కార్పోరేషన్ ద్వారా లబ్ధిదారులకు ఆటోలను పంపిణీ చేశారు. అన్వర్, అక్బర్, ఖాజాపాష, శఫీ, గౌస్, జాఫర్, ఐహెచ్‌జీ ఖాన్‌కు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ రఘునందన్‌రావు, పోలీసు కమీషనర్ సందీప్ శాండీల్య, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి ఆందజేశారు.

సీఎం చేతుల మీదుగా

విశ్వనాథ్ గుప్తాకు పురస్కారం

ఇబ్రహీంపట్నం: విద్యారంగంలో ఉత్తమ సేవలందించినందుకుగాను ఇబ్రహీంపట్నం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.విశ్వనాథ్‌గుప్త 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. గోల్కొండ కోటపై జరిగిన ఈ వేడుకల్లో ఆయనకు ఈ పురస్కారం ప్రదానం చేశారు. ఈ పురస్కారం కింద మూడు లక్షల రూపాయల చెక్కు, సిల్వర్ మెడల్, అధికారిక కమాండేషన్ అందజేశారు. సర్వీస్ బుక్కులో ఈ పురస్కారం తీసుకున్నట్లు నమోదు చేయడమేగాక ఒక సంవత్సరం ఇంక్రిమెంటు ఇస్తారు. గ్రూప్-2 కేటగిరీ రాష్ట్ర స్థాయి ఉద్యోగుల్లో ఆయనకు ఈ పురస్కారం లభించింది. ప్రధానోపాద్యాయుడిగా ఆయన విద్యార్థులకు అందించిన సేవలు, విధి నిర్వహణలో నిబద్దతే ఈ పురస్కారం రావడానికి కారణమైంది. అంతేగాక దాతల సహకారంతో పాఠశాలను అన్నిరకాలుగా అభివద్ధి చేయడానికి తగు చొరవ చూపడమేగాక కార్పోరేట్ స్థాయిలో దీనిని తీర్చిదిద్దారు. పాఠశాలలో పచ్చదనం పెంచారు. కిచెన్ షెడ్డు నిర్మాణం, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీల ఏర్పాటు, నీటి శుద్ధి యంత్రంతో స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని మరింత బాద్యతతో ముందుకు పోతానని అన్నారు. తనకు ఈ పురస్కారం రావడానికి తనతో పాటు పనిచేస్తున్న ఉపాద్యాయుల కృషి కూడా ఉందని అన్నారు.

వివిధ రంగాల్లో పురస్కారాలందుకున్నది వీరే..

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ రఘునందన్‌రావు, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండీల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. జిల్లాలో 147 మంది పురస్కారాలు అందుకున్నారు. ఇద్దరు ఉద్యోగులు తెలంగాణ ప్రోత్సాహక అవార్డులను అందుకున్నారు. కొత్తూరు మండలం కొడిచర్ల గ్రామ రెవెన్యూ అధికారి సయ్యద్ అప్సర్ అలీతో పాటు డీఆర్‌డీవో పీడీ ప్రశాంత్‌కుమార్ తెలంగాణ ప్రోత్సాహక అవార్డులను అందుకున్నారు. సీపీవో శర్మ, టీఎస్‌డబ్ల్యుఈఐడీసీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వీరుపాక్ష ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు.

రెవెన్యూ శాఖలో..

మధుకర్‌రెడ్డి, హరిప్రియ, స్వర్ణలత, లలిత, జి. సురేష్‌కుమార్, కె. వెంకట్‌రెడ్డి, ఆర్‌పీ జ్యోతి, వి. లావణ్య, బి. చందర్‌రావు, కె. రాములు, ఎండీ నయిమోద్దీన్, ఎ. శ్రీను, ఆర్. శ్రీనివాస్, కె. సుబ్రమణ్యం, కె. కీర్తిసాగర్, ఎంఏ ఖయిూం, విజయకుమార్, ఎ. వరున్, అర్చన రమేష్, మల్లేష్, యాదగిరిరెడ్డి, మహాలక్ష్మి, ఇంద్రసేనారెడ్డి, పి. నర్సింహ్మ, మహిపాల్‌రెడ్డి, కె. కామేశ్వరి, నరేష్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

సైబరాబాద్ పోలీస్ పరిధిలో..

గంగాధర్, బాల్‌రాజ్, వెంకట్‌రెడ్డి, జి. విజయ్‌కుమార్, ఎస్ క్రిష్ణ, శ్రీశైలం, చెన్నయ్యగౌడ్, లవకుమార్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, యు. నరేష్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

రాచకొండ పరిధిలో..

ఎస్. లింగయ్య, కాశీవిశ్వనాథ్, కె. జగనాథ్‌రెడ్డి, ఎంఏ గౌస్ మొయినోద్దీన్, డి. దిలీప్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వి. శివరాజ్, ఎండీ ఖాజా సంయోద్దీన్, హర్శవర్ధన్‌రెడ్డి, టీవీవీ సత్యనారాయణ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

అగ్నిమాపక శాఖలో..

ఎస్. పద్మయ్య, డి. భాస్కర్, ఎ. యాదగిరి, ఆర్. ధనాంజల్, ఎ. శివకుమార్, ఎన్. రవీందర్‌రెడ్డి, వై. రమేష్, పి. మల్లయ్య, రామక్రిష్ణారెడ్డి, ఎం. హన్మంతరావు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో..

జయలక్ష్మి, కె. ధనలక్ష్మి, విజయ్‌కుమార్, వీజేఆర్‌కే ప్రసాద్, కె. శివశంకర్, రఘు, డి. జ్ఞానేశ్వర్, సత్యానందం, ఎండీ సత్తార్, పి. ఈశ్వర్, సబేర్ అలీ, బి. జగన్‌మోహన్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

పశుసంవర్ధ, వ్యవసాయ, హార్టికల్చర్, మార్కెటింగ్ శాఖలో..

పశుసంవర్ధక శాఖలో డాక్టర్ శ్రవణ్‌కుమార్, వ్యసాయ శాకలో ఈ.. దీన, కె. కోటేశ్వర్‌రెడ్డి, మార్కెటింగ్‌శాఖలో ఎం. వెంకటయ్య హార్టికల్చర్‌లో శ్రీనివాస్, కనకలక్ష్మి ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

బీసీ సంక్షేమ, సీఈవో జిల్లా పరిషత్, సివిల్ సప్లయ్‌లో..

బీసీ సంక్షేమ శాఖలోజె. సూర్య ప్రసాద్, రాయల్‌గౌడ్, సీఈవో జిల్లా పరిషత్‌లో ఎ.అనీల్‌కుమార్, సవిల్ సప్లయ్‌లో జి. నాగలక్ష్మి, కోఆపరేషన్‌లో కె. శ్రీనివాసులు, కె. చంద్రశేఖర్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

సెంట్రల్ బ్యాంకు, ఎడ్యుకేషన్, ఎండోమెంట్ శాఖలో..

సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్‌లో ఎం. అనురాధ, ఎడ్యుకేషన్‌లో ఎస్ లింగానందం, ఎండోమెంట్‌లో డి. మధుబాబు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

గ్రౌండ్ వాటర్, జీవీకే, ఇండస్ట్రీస్, ఐఅండ్ పీఆర్ శాఖలో

గ్రౌండ్ వాటర్ విభాగంలో ఎం. రమేష్, సంధ్యారాణి, జీవీకే ఈఎంఆర్‌ఐలో భరత్ తేజావత్, మహేశ్వర్ కొడిపే, ఇండస్ట్రీస్‌లో శ్రీనివాసులు, ఎం. గంగయ్య, శ్రీకాంత్‌రెడ్డి, ఐఅండ్ పీఆర్‌లో ఎంఏ రషీద్, ఎండీ జైద్దీన్ పత్రాలను అందుకున్నారు.

పంచాయతీరాజ్, పింఛన్లు, ప్లానింగ్, బిల్డింగ్స్ డిపార్టు మెంట్‌లో..

పంచాయతీ రాజ్‌శాఖలో పి. కవిత, బి. శ్రీనివాస్‌రెడ్డి, డి. చిరంజీవచారి, సత్యప్రసాద్, భారతి, పింఛన్‌లో సయ్యద్ యూనూస్, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో జి సుధాకర్, వి. అశోక్ రెడ్డి, ఎ. శీనయ్య, బిల్డింగ్ డిపార్ట్‌మెంట్‌లో కె. అమృత, ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

గ్రామీణాభివృద్ధి శాఖలో..

నర్సింగ్ నాయక్, శివశంకర్‌రెడ్డి, ఎం. యాదగిరి, ప్రభాకర్, జి. నర్సింమ్మ, పి. వెంకటయ్య, పి. వీరయ్య, యాదగిరి, యాదయ్య, సోమశేఖర్‌రెడ్డి, సదామోహన్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

వివిధ శాఖలో..

సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలో ఎ. శశికుమాంర్, ఎండీ అఫ్జల్, సీఐఎల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఆర్. రామక్రిష్ణ, బి. శ్రీనివాస్, ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ వసంతలక్ష్మిదేవి, జి. ఝాన్సీలక్ష్మిదేవి, వాణి ప్రసన్న, గిరిజన శాఖలో ఎన్. సుభాన్, యు. వెంకటేశ్, అసిస్టెంట్ రీజనల్ కండక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, కె. శ్రీనివాస శర్మ, శంషాబాద్ సబ్‌రిజిస్ట్రార్ ఎంఏ నయీమ్, ఎస్ఏ ఆర్‌వో. అనిల్‌కుమార్, రవాణా శాఖలో వి. సురేందర్‌రెడ్డి, ఉపాసని, జయక్రిష్ణసింగ్, సర్వేయర్ భాగ్యలక్ష్మి, శిశుసంక్షేమ శాఖలో జి. రమ, నిర్మల, పీవి రమేష్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.



పార్టీని విస్తరించి ఇంటింటికి తీసుకుపోవడానికి కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు నానావత్ బిక్కునాయక్ కోరారు. మంగళవారం అన్నోజిగూడ గ్రామంలో నిర్వహించిన మండల పార్టీ కార్యకర్తల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడాడు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాలరాజు, హరినాయక్, సుమన్, కళ్యాన్, తౌర్యా నాయక్, అర్జున్, సంతోష్ పాల్గొన్నారు.

-ఘట్‌కేసర్

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



కీసరలో జెండాను ఎగరవేస్తున్న నాయకులు



ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద గౌరవ వందనం చేస్తున్న ఎంపీపీ, అయా శాఖల అధికారులు



ఘట్‌కేసర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

కీసర: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని వాడవాడాల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మంగళవారం జరిగిన ఈ వేడుకల్లో మండలంలోని రెవెన్యూ, మండల పరిషత్, తహసీల్దార్, పోలీస్ స్టేషన్, సహకారా సంఘం, స్నేహ మహిళ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రంథాలయం, పశు వైద్యాశాలలతో పాటు మండలంలోని నాగారం, దమ్మాయిగూడ, కీసర, రాంపల్లి, గోధుమకుంట, రాంపల్లి దాయర, భోగరం, తిమాయ్మిపల్లి, యాద్గార్‌పల్లి, అంకిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, యువజన సంఘాల కేంద్రాల కార్యాయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు, ఆయా రాజకీయ పార్టీ నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలాపించారు.

బీసీ గురుకుల పాఠశాలలో..

కీసర రూరల్: కీసర మండలం అహ్మద్‌గూడలోని హరిజోన్ ఇంజనీరింగ్ కాలేజీలో నెలకొల్పిన నాంపల్లి, సికింద్రాబాద్, జూబ్లీ హిల్స్, బహద్దూర్‌పురాలకు చెందిన బాలల గురుకుల పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. నాంపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఖయ్యూమ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేట్‌కు ధీటుగా విద్యనందించేందుకు గురుకుల పాఠశాలలను నెలకొల్పిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పాఠశాల ప్రిన్సిపల్ పి.ప్రభాకర్‌రెడ్డి, బహదూర్‌పుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్‌లో..

ఘట్‌కేసర్ రూరల్: మండలంలోని కొండాపూర్, అవుశాపూర్, అంకుశాపూర్, ఏదులాబాద్, వెంకటాపూర్, ప్రతాప్‌సింగారం, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, యంనంపేట్ తదితర గ్రామాపంచాయితీలపైన సర్పంచ్‌లు జాతీయాజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏదులాబాద్ సమీపంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో ప్రిన్సిపల్ గంగయ్యాయాదవ్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బట్టె శంకర్ మాట్లాడుతూ ఎందరో త్యాగఫలం వల్ల మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. విద్యార్థులు, యువకులు దేశం పట్ల భాద్యతయుతంగా ఉండాలన్నారు. వివిద క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మంకం రవి, వార్డు సభ్యుడు బింగి యుగేందర్ గౌడ్, వైస్‌ప్రిన్సిపల్ మార్తా మార్గారే, ఉపాధ్యాయురాళ్ళు మమత, మంజుల, మహేశ్వరి, అలువేలు మంగ, సౌజన్య, అరుణ, వార్డెన్ సఫీయా, డి. లత, అబీబున్నీస్సా, నాయకులు మాచర్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మండలంలో..

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ బండారి శ్రీనివాస్, తహసీల్దార్



కీసర సహకార సంఘం కార్యాలయంలో..

కార్యాలయంపై తహసీల్దారు రాజేశ్వర్‌రెడ్డి, పోలీసు స్టేషన్‌పై సిఐ ప్రకాష్, ఎంఈవో కార్యాలయంపై ఎంఈవో నర్సింహ్మారెడ్డి, స్నేహమహిళ సోసైటీ కార్యాలయంపై అధ్యక్షురాలు లక్ష్మమ్మ, రైతు సేవా సహకార సంఘంపై చైర్మన్ గొంగళ్ళ స్వామి, విద్యుత్ సబ్‌స్టేషన్‌పై విద్యుత్ ఎడి రమణారెడ్డి, ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని కేంద్రీయ విద్యాలయంలో ప్రిన్సిపల్ ఈ. కృష్ణమూర్తి, ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌పై సిఐ మల్లయ్య, సబ్‌రిజిష్ట్రార్ కార్యాలయంపై సబ్‌రిజిష్ట్రార్ సీతారామ్, గ్రామపంచాయతీలపై సర్పంచ్‌లు జాతీయజెండాను ఎగరవేశారు. సంస్కృతీటౌన్‌షిప్‌లో ప్లాట్‌ఓనర్స్ అసోషియోషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు, ఏదులాబాద్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై మండల అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్, చౌదరిగూడ సాయిబాబా కాలనీలో కాలని అధ్యక్షుడు విజయ్‌ముదిరాజ్, ఘట్‌కేసర్ వీకర్‌సెక్షన్ కాలనిలో యూనివర్‌సెల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఏగరవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాలతో స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. కార్యక్రమాలలో ఉపాధ్యాక్షుడు లక్ష్మయ్య, యాదగిరి, నర్సింగ్‌రావు, లక్ష్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమేష్, శ్రీకాంత్, లింగస్వామి, ఎంపీడీవో శోభ, డిప్యూటీ తహసీల్దారు శ్రీధర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్ అద్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్, సగ్గ అనిత, ఎం.ఎ కయ్యూం, గురుజకుంట్ల నర్సింహ్మా, మేరుగు నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

అన్నోజిగూడ ప్రభుత్వ పాఠశాలలో..

మండల పరిదిలోని అన్నోజిగూడ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం హెల్పింగ్ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అంతకుముందు పోచారం పంచాయతీలోని కె. ఎల్ మహేంద్రనగర్, వికలాంగుల కాలనీలలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాందారీ లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు బోయపల్లి కొండల్‌రెడ్డి, భరత్‌ద్వాజ్, కల్యాణ్, వెంకట్, శివ, సాయి, సతీష్, అన్వర్ పాషా, నర్సింహ్మా, ఉపేందర్, లింగమల్లు, రాములు, అంకాళప్ప, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఈవోపీఆర్డీగా సునంద

ఘట్‌కేసర్: గ్రామపంచాయతీలను అభివృద్ధి పదంలో నడిపించుటలో నిరంతరం కృషి చేస్తున్న ఘట్‌కేసర్ మండల పంచాయతీ విస్తరణ అధికారి సునందకు ఉత్తమ అధికారి అవార్డు వరించింది. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. పంచాయతీలలో పారిశుధ్య సమస్యను పరిష్కరించడం, హరితహారం కార్యక్రమంలో పంచాయతీ అధికారులను, సిబ్బందిని భాగస్వాములను చేసి నిరంతరం హరితహారం కార్యక్రమం పట్ల చేస్తున్న కృషిలో భాగంగా ఆమెకు అవార్డు దక్కింది.



మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ గంగయ్యాయాదవ్ తదితరులు..



హరిజోన్ ఇంజనీరింగ్ కాలేజీలో బీసీ గురుకుల విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్



గౌరవ వందనం స్వీకరిస్తున్న బీసీ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు ఖయ్యూమ్, ప్రభాకర్‌రెడ్డి, జయప్రకాశ్





గురుకుల పాఠశాలలో దేశ చిత్ర పటంతో విద్యార్థి, భరత మాత వేషధారణలో చిన్నారి



స్టేజీపై కూర్చున్న డిప్యూటీ సీఎం, అధికారులు



హరితహారంపై ప్రదర్శన



గౌరవ వందనం చేస్తున్న న్యాక్ శిక్షణ బృందం



సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న ప్రముఖులు

ఘనంగా జెండా పండుగ

రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి స్టేడియంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ హాజరై ఉదయం 10 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పలు రకాల శటాలను ప్రదర్శించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను డిప్యూటీ సీఎంతో పాటు కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండీల్య అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను ఆకట్టుకున్నాయి.



విద్యార్థుల నృత్యాలు







జెండా వందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం, కలెక్టర్



శంకర్‌పల్లిలో భారీ జాతీయ జెండాతో విద్యార్థులు



విద్యార్థుల ప్రదర్శన





పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం





అభివృద్ధి కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన



గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు

ఎంపీ కవిత, తదితరులు

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్‌పీ సింగ్



జెండా ఊంఛా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో ఐదో అక్షరం E
అపసవ్య దిశలో ఐదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18 3 18 5 1 20 15 18
P A R T N E R C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 -4 -1 +1 -2 +1 -3 +1 -4
O B P U K F N B S C B Q P N
15 2 16 21 11 6 14 2 19 3 2 17 16 4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6 — 6 4 2 1 3 5
C O U S I N — N S O C U I
1 2 3 4 5 6 — 6 4 2 1 3 5
R E A S O N — N S E R A O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5 — 12 1 21 7 8
S M I L E — L A U G H
+1 +2 +3 +4 +5 — +1 +2 +3 +4 +5
T O L P J — M C X K M
20 15 12 16 10 — 13 3 24 11 13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5 — 2 9 7
I C E — B I G
-1 -2 -3 — -1 -2 -3
H A B — A G D
8 1 2 — 1 7 4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5 — 3 8 1 9 18
T A B L E — C H A I R
+1 +3 +5 +7+9 — +1 +3 +5 +7+9
U D G S N — D K F P A
21 4 7 19 14 — 4 11 6 16 27
గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూర్యెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడిబిఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు



కొమ్ము సుందర్‌రాజు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం


16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్భంద విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

			25) డి	34) ఎ	43) ఎ
1) ఎ	9) డి	17) బి	26) డి	35) బి	44) సి
2) సి	10) బి	18) బి	27) సి	36) సి	45) ఎ
3) సి	11) సి	19) డి	28) డి	37) డి	46) బి
